RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, మే 16, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 34 | పేజీలు: 8 | వెల : రూ.1



హిమంత్‌కు కేంద్రంలో కీలక పదవి

## కేంద్రరాజకీయాల్లోకి సీబీఎన్



ఏపీ సీఎం చంద్రబాబు ఇటీవల బిజీ అయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆయన ఇంటికి వెళ్లి చర్చించడం. తరువాత చంద్రబాబు ఢిల్లీ వెళ్లడం.. కేంద్ర మంత్రులతో వరుసగా భేటీలు కావడం... ప్రత్యేకంగా హోం శాఖ మంత్రి అమిత్ షా తో చర్చించడం.. ఇవన్నీ చూస్తుంటే దేశంలో ఏదో రాజకీయ నిర్ణయం ఉంటుందన్న చర్చ నడుస్తోంది. ప్రధానంగా చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారు అన్న ప్రచారం పతాక స్థాయిలో జరుగుతోంది. అన్నింటికీ మించి ఆయన ఈ దేశానికి ఉప ప్రధాని కాబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభం అయింది. అనేక రకాల కథనాలు, గాసిప్స్ వస్తున్నాయి. అయితే మూడు నెలల కిందట ఇటువంటి ప్రచారం జరిగింది.

**విజయవాడ, మే 15, (వాయిస్ టుడే )**

బీహార్ సీఎం గా ఉన్న నితీష్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. త్వరలో ఆయన కేంద్ర మంత్రివర్గంలో చేరుతారన్న ప్రచారం నడుస్తోంది. అయితే అప్పట్లోనే సీఎం చంద్రబాబు తన పదవికి రాజీనామా చేసి ఈ దేశానికి ఉప ప్రధాని అవుతారన్న ప్రచారం నడిచింది.ప్రస్తుతం దేశంలో కాంగ్రెస్ పార్టీ కొద్దిపాటి బలం పెంచుకుంటుందన్న టాక్ వినిపిస్తోంది. భారతీయ జనతా పార్టీలో దెబ్బతిన్న విపక్షాలు ఇప్పుడు ఏకతాటిపైకి వస్తున్నాయి. దాదాపు దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ నేతలంతా బిజెపి పై కారాలు మిరియాలు నూరుతున్నారు. అయితే ఒక్కో రాష్ట్రం బిజెపి స్వాధీనం అవుతున్నా.. సార్వత్రిక ఎన్నికల విషయానికి వచ్చేసరికి ప్రజల మూడ్ మారే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ నేతలు ఏకతాటి పైకి వస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని బిజెపి పెద్దలు అంచనా వేస్తున్నారు. ఆ కూటమిలోకి చంద్రబాబు చేరితే అదనపు బలం అన్న అంచనాలు కూడా ఉన్నాయి. అందుకే జాతీయస్థాయిలో చంద్రబాబుకు ఉప ప్రధాని పదవి ఇచ్చి.. రాజకీయ మూడ్ మారకుండా... విపక్ష నేతలు బలం పెంచుకోకుండా ఉండేందుకు కేంద్ర పెద్దలు ఇలా ప్లాన్ చేసినట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లడం కుదిరే

(మిగతా 2వ పేజీలో)

## ఇంటర్ విద్యలో భారీ మార్పులు

**హైదరాబాద్, మే 15, (వాయిస్‌టుడే)**



ఇంటర్ విద్యలో కీలక మార్పులుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది. 2026–27 విద్యాసంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమలు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. మొత్తంగా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను ప్రవేశపెట్టింది. సైన్స్ విద్యార్థులకు గతంలో ఉన్న 30 మార్కుల ప్రాక్టికల్స్ విధానాన్ని రెండు సంవత్సరాలకు విభజించింది. ఇకపై ఇంటర్ మొదటి సంవత్సరంలోనూ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీకి ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ప్రాక్టికల్స్ పరీక్షలకు ఫస్ట్ ఇయర్‌లో 15 మార్కులు, సెకండియర్‌లో 15 మార్కులు కేటాయించనున్నారు. గణితంలోనూ యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను ప్రవేశపెట్టింది. గణితంలో 75 మార్కులకు బదులు 60 మార్కులకు ఫైనల్ (థియరీ) పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్నల్ అసెస్మెంట్‌కు ఒక్కో ఏడాదికి అంటే ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్‌కు 15 మార్కులు చొప్పున కేటాయించనున్నారు. అదేవిధంగా హ్యుమానిటీస్‌లో కూడా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌కు 20 మార్కులు కేటాయిస్తారు. ఫైనల్ థియ రీ పరీక్షలు 100 మార్కులకు బదులు 80 మార్కులకే నిర్వహించనున్నారు. భాషా (లాంగ్వేజెస్) సబ్జెక్టులలోనూ 100 మార్కులకు బదులు 80 మార్కులకు ఫైనల్ థియరీ పరీక్షలు, 20 మార్కులు ఇంటర్నల్ అసెస్మెంట్‌కు కేటాయించనున్నారు. ఎంఈసీ మ్యాథమెటిక్స్‌కు గతంలో ఇంటర్నల్ అసెస్మెంట్ ఉండేది కాదు. 75 మార్కులకు థియరీ పరీక్షే ఉండేది. కానీ ఇప్పుడు 20 మార్కులను ఇంటర్నల్ అసెస్మెంట్‌కు, 80 మార్కులు థియరీ పరీక్షకు కేటాయిస్తారు. అలాగే ఎంఈసీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గణిత ప్రశ్నపత్రాన్ని రూపొందించనున్నారు. ఈ సంస్కరణల నేపథ్యంలో పాఠ్యపుస్తకాలను కూడా సవరించింది. మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం సవరించిన సిలబస్‌తో కూడిన పుస్తకాలను నిపుణుల కమిటీ పర్యవేక్షణలో రూపొందించారు. ఈ కొత్త పుస్తకాల్లో డయాగ్రామ్స్, నాలెడ్జ్ బాక్సులు, క్యూఆర్ కోడ్లు, భారతీయ జ్ఞాన వ్యవస్థలకు సంబంధించిన సమాచారాన్ని చేర్చారు. విద్యార్థులకు

(మిగతా 2వ పేజీలో)

## వరంగల్, ఖమ్మం, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు



హైదరాబాద్, మే 15, (వాయిస్ టుడే ) : తెలంగాణలో కొత్తగా మరికొన్ని నగరాలకు ఔటర్ రింగ్ రోడ్డులు రాబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు ఇతర ప్రాంతాలకు సంబంధించి మెగా గ్రోత్ కారిడార్‌ల్లో ఏకరీతి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంపై మున్సిపల్‌శాఖకు సూచించారు. రాష్ట్రంలో మెగా గ్రోత్ కారిడార్ల అభివృద్ధి, వాటి ప్రణాళికలపై ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణలోని ప్రతిపాదిత మెగా గ్రోత్ కారిడార్ల అభివృద్ధి ప్రణాళికలపై అధికారులకు పలు సూచనలు చేశారు.'మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలుపుతూ గ్రోత్ కారిడార్ ఏర్పాటు ప్రణాళికలు రూపొందించాలి. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి గ్రోత్ కారిడార్ ఏర్పాటు చేయాలి. నల్గొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్‌ను,

(మిగతా 2వ పేజీలో)




## గులాబీ జోరు అందుకుంటుందా..

**హైదరాబాద్, మే 15, (వాయిస్‌టుడే)**

తెలంగాణాకు మోడీ వచ్చి సగం రోజు అక్కడే ఉండి చేసిన రాజకీయ కలకలం అంతా ఇంతా కాదు, సీఎం రేవంత్ రెడ్డిని తమతో కలవమని బంపర్ ఆఫర్ ఇచ్చారు. దాంతో ఎవరికి తోచిన విధంగా వారు దీని మీద విశ్లేషించి రచ్చ చేశారు. ఇక రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్డీయే బలోపేతం మీద మోడీ మిత్రులతో చర్చించారు అన్న వార్తలతో అటు ఆంధ్రాలో వైసీపీ ఇటు తెలంగాణాలో బీఆర్ఎస్ కూడా ఉలిక్కిపడి ఫ్యూచర్ కోర్స్ ఆఫ్ యాక్షన్ లోకి దిగిపోతున్నాయి. కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ లో తాజాగా బీఆర్ఎస్ సీనియర్లతో అతి ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఏకంగా ఆరు గంటల సేపు ఈ మీటింగ్ సాగింది అని అంటున్నారు. ఈ మీటింగ్ వేరీ సీరియస్ గానే సాగింది అని అంటున్నారు. ఏకంగా బీఆర్ఎస్ ని గ్రౌండ్ నుంచి టాప్ లెవెల్ వరకూ కొత్త రూపుతో షేపుతో తీర్చిదిద్దాలని కేసీఆర్ పార్టీ వర్గాలకు దిశా నిర్దేశం చేశారని అంటున్నారు బీఆర్ఎస్ విషయంలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు

(మిగతా 2వ పేజీలో)

## హరీష్ పార్టీకి దూరమౌతున్నారా...



మెదక్, మే 15 (వాయిస్‌టుడే) : హరీష్ రావు తాను అమెరికా వెళు_తున్నట్లుగా ప్రకటించారు. కొన్నాళ్లు అక్కడే ఉంటానని కూడా సోషల్ మీడియాలో తెలిపారు. ఎన్నాళ్లన్నది చెప్పలేదు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలతో సహజంగానే హరీష్ రావు అమెరికా పర్యటన బీఆర్ఎస్‌లో అంతర్గతంగా కలకలం రేపుతోంది. గతంలో కవిత కూడా అలా అమెరికా పోయినప్పుడు ఇక్కడ చాలా జరిగాయి. ఆమె వచ్చే సరికి.. ఆమెకు, పార్టీకి మధ్య పూడ్చలేనంత గ్యాప్ వచ్చింది. చివరికి అది సొంత పార్టీ ప్రకటనకు దారి తీసింది. కొద్ది రోజులుగా బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ వర్గానికి, హరీష్ రావు వర్గానికి మధ్య కోల్డ్ వార్ నడుస్తోందనే వార్తలు వెబ్ మీడియాలో ప్రముఖంగా వినిపిస్తున్నాయి. పార్టీ పగ్గాల విషయంలో గానీ, భవిష్యత్తు

(మిగతా 2వ పేజీలో)

## బండి వ్యవహారంపై అధిష్టానం ఆరా..

హైదరాబాద్, మే 15, (వాయిస్ టుడే ) : తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కు పెద్ద తిప్పలే ఎదురవుతున్నాయా? పుత్రుడి కారణంగా ఆయన సంపాయించుకున్న పేరు, పరపతి ఇబ్బందుల్లో పడిపోయిందా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. బండి కుమారుడు భగీరథ్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాంటూ.. బాలిక వాంగ్మూలం ఇవ్వడం... దీనిపై కేసు నమోదు కావడం తెలిసిందే. అయితే.. వాస్తవానికి నాలుగు రోజులుగా ఈ వ్యవహారం నలుగుతున్నా.. అనూహ్యంగా ఇప్పుడు ఢిల్లీ వరకు పాకింది. "కేంద్ర సహాయ మంత్రి బండి కుమారుడిపై పోక్సో కేసు నమోదైంది" అంటూ.. మంగళవారం సాయంత్రం హోరెత్తి పోయింది. అంతేకాదు.. దీనికి కర్ణాటకలోని మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు.. మాజీ ఎంపీ..ప్రజ్వల్ రేవణ్ణ ఉదంతాన్ని కూడా జతకలిపి మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు, వివరణలు, వార్తలు ప్రసారం చేశారు. ఈ పరిణామం జరుగుతున్న క్రమంలోనే కేంద్ర మహిళా కమిషన్ తోపాటు.. కేంద్ర హోం శాఖ(దీనిలోనే బండి సంజయ్ సహాయ మంత్రిగా ఉన్నారు) ఆరా తీసినట్టు కూడా మీడియా

(మిగతా 2వ పేజీలో)





## 16 రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

# బండి వ్యవహారంపై అధిష్టానం ఆరా..

వెల్లడించింది. నిజానికి ఇప్పుడు ఎన్నికలు అయిపోయాయి కాబట్టి సరిపోయిందని.. లేకపోతే.. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఈ వ్యవహారమే బీజేపీని ఇరుకున పెట్టి ఉండేదన్న చర్చ కూడా జరిగింది. ఇదిలావుంటే.. అసలు ఏం జరిగిందన్న విషయంపై కేంద్ర హోం శాఖ వర్గాలు కూడా ఆరా తీశాయి. దీనిపై తెలంగాణ డీజీపీని నివేదిక కోరే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు.. కేంద్ర మంత్రి బండి నుంచి కూడా వివరణ తీసుకుంటారన్న చర్చ జరిగింది. ఎలా చూసుకున్నా.. బండి కుమారుడి వ్యవహారం ఢిల్లీ వరకు చేరడం గమనార్హం. ఈ విషయంలో తన కుమారుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని బండి సంజయ్ చెబుతున్నారు. దీనిని తొలుత రాజకీయ కుట్రగా ఆయన పేర్కొన్నా.. తరువాత తప్పు చేసి ఉంటే.. తన కుమారుడైనా శిక్షకు అర్హుడే అన్నారు. సో.. దీంతో వ్యవహారం.. ముదురుతున్న సంకేతాలు వస్తున్నాయి. మరో వైపు.. భగీరథ్ కనిపించకుండా తప్పించుకోవడం.. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్న దరిమిలా.. మరింతగా అనుమానాలు బలపడుతున్నాయి. ఇప్పుడు కేంద్రం కూడా జోక్యం చేసుకుంటే.. పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుందని అంటున్నారు. మరి ఏంజరుగుతుందో చూడాలి



# హిమంత్‌కు కేంద్రంలో కీలక పదవి



న్యూఢిల్లీ, మే 15 (వాయిస్ టుడే ) : అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. హిమంత బిశ్వశర్మ వరుసగా రెండోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. మే 12న పదవీ బాధ్యతలు చేపట్టారు. బీజేపీ మూడోసారి అధికారం చేపట్టడంతో ఆయన రెండోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రజల మధ్య ప్రవేశం, విద్యా సంస్కరణలతో ప్రజా నేతగా ఎదిగిన హిమంత, సర్బానంద సోనోవాల్ ప్రభుత్వంలో మంత్రిగా విద్యా వ్యవస్థను బలోపేతం చేశారు. అధికారులు రాత్రి పాఠశాలల్లో ఉండేలా చేసిన వినూత్న చర్యలు విశేష ప్రశంసలు అందుకున్నాయి.ఎన్నికల ప్రచారంలో 'మోదీ ప్రభుత్వం' పాటలు, పాదయాత్రలు, సైకిల్ యాత్రలు, రన్నింగ్‌లతో వినూత్న వ్యూహాలు రూపొందించారు. 2019, 2021 అసెంబ్లీ, 2024 లోక్‌సభ, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నినాదం కీలకం. ఈ విధానాలు బీజేపీ గెలుపును నిర్ధారించాయి.హిమంతను బీజేపీ జాతీయ నాయకుడిగా రూపొందిస్తోంది. మహారాష్ట్ర, హర్యాణ, గోవా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బెంగాల్ సీఎంలు 50 ఏళ్ల లోపు యువకులు. వీరు దీర్ఘకాలిక రాజకీయ భవిష్యత్తును సూచిస్తున్నారు. యోగి ఆదిత్యనాథ్ తర్వాత హిమంతకు అలాంటి ఇమేజ్ ఏర్పాటు జరుగుతోంది.నార్త్ ఈస్ట్‌లో బీజేపీ బలాన్ని పెంచిన హిమంత, యూపీ, జార్ఖండ్, ఒడిశా, బెంగాల్ ఎన్నికల్లో ప్రచారం చేశారు. హైదరాబాద్ వినాయక నిమజ్జనంలో పాల్గొన్నారు. అస్సాం--బెంగాల్ మధ్య శత్రుత్వాలను అధిగమించి, 'మామ' అనే స్నేహపూర్వక సంబోధన పొందారు. 1980ల వరకు బెంగాలీ--అస్సామీ గొడవలను ఏకం చేసిన ఆయన ప్రచార వ్యూహాలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించాయి. హిమంత యూపీ ఎన్నికల్లో ప్రచారం చేశాడు. లోక్‌సభ ఎన్నికల సమయంలో పలు రాష్ట్రాల్లో ప్రచారం చేశారు. హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనంలో పాల్గొన్నారు.హిమంత ప్రచారాలు యువతకు గుర్తింపు, జాతీయ అవకాశాలు కల్పిస్తున్నాయి. 2029 లేదా 2032 నాటికి జాతీయ నాయకుడిగా ఎదగడం ఖాయం. బీజేపీ యువ లీడర్‌షిప్ వ్యూహం ద్వారా పార్టీ భవిష్యత్తును బలోపేతం చేస్తోంది.

# 16 రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

న్యూఢిల్లీ, మే 15 (వాయిస్‌టుడే) : భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను అత్యంత పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించే లక్ష్యంతో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఇప్పుడు మూడో దశకు చేరుకుంది. ఈసీ వెలువరించిన తాజా ఆదేశాల ప్రకారం.. పంజాబ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ, హర్యానాతో పాటు తెలుగు రాష్ట్రాలు సహా మొత్తం 16 రాష్ట్రాలు , 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. గతేడాది బీహార్‌లో ప్రారంభమైన ఈ స్పెషల్ రివిజన్, ఇప్పుడు దేశంలోని మెజారిటీ రాష్ట్రాలకు విస్తరించింది.ఈ మూడో దశలో దాదాపు 36.73 కోట్ల మంది ఓటర్ల డేటాను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ఇందుకోసం సుమారు 3.94 లక్షల మంది బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరిస్తారు. మర ణించిన వారి పేర్లు తొలగించడం, చిరునామాలు మారిన వారి వివరాలను సరిచేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, డూప్లికేట్ ఎంట్రీలను ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉన్న వాటిని తొలగించడం ఈ డ్రైవ్ ప్రధాన ఉద్దేశ్యం. రాజకీయ పార్టీలు కూడా తమ తరపున 3.42 లక్షల మంది బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి ఈ ప్రక్రియను పర్యవేక్షించవచ్చు.ప్రస్తుతం దేశంలో జరుగుతున్న సెన్సస్ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని, ఈ ా×= షెడ్యూల్‌ను ఈసీ ఖరారు చేసింది. రెండింటికీ ఒకే రకమైన యంత్రాంగం అందుబాటులో ఉండటం వల్ల పనులు వేగంగా పూర్తవుతాయని కమిషన్ భావిస్తోంది. హిమాచల్ ప్రదేశ్,



జమ్మూ కాశ్మీర్ , లడఖ్ ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు, సెన్సస్ ఫేజ్-2 పనుల దృష్ట్యా, అక్కడ షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని ఈసీ స్పష్టం చేసింది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లోనూ ఈ ప్రక్రియ మే నెలాఖరు నాటికి ముమ్మరం కానుంది. ఇప్పటికే మొదటి రెండు దశల్లో భాగంగా 13 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రత్యేక ప్రక్షాళన పూర్తయింది. అక్కడ సుమారు 59 కోట్ల మంది ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. తాజా మూడో దశతో కలిపి దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ ఒక కొలిక్కి రానుంది. ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ లింకింగ్ వంటి అంశాలపై కూడా ఈ సమయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకతవకలు జరగకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే తమ ప్రాధాన్యతని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. రాజకీయ పార్టీలు ఈ ప్రక్రియలో క్రియాశీలకంగా పాల్గొని, బూత్ స్థాయిలో సహకరించాలని ఈసీ కోరింది. 2027లో జరగబోయే వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందే లోప రహిత ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలనే పట్టుదలతో కమిషన్ ఈ భారీ కసరత్తును నిర్వహిస్తోంది

# సనత్ నగర్ టిమ్స్‌ను సందర్శించిన కేటీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన 1000 పడకల సనత్ నగర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లడుతూ హైదరాబాద్ నగర ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు. గతంలో గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారమైతే, నేడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యాధునిక టిమ్స్ హాస్పిటల్స్ అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్లో ఎయిమ్స్ స్థాయి వైద్యం అందించేలా టిమ్స్ను ఆలోచించి రూపకల్పన చేశాం అని అన్నారు. సనత్నగర్ టిమ్స్ కోసం 22 ఎకరాల విస్తీర్ణాన్ని వినియోగించామని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్తో హాస్పిటల్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు పోటీగా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం టిమ్స్ను తీసుకువచ్చిందన్నారు. హైదరాబాద్లో సనత్నగర్, ఎల్బీనగర్, ఆల్వాల్ ప్రాంతాల్లో టిమ్స్ హాస్పిటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వరంగల్లో 2000 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రిని, నిమ్స్ ఆసుపత్రిని కూడా భారీ స్థాయిలో విస్తరించామని చెప్పారు. సనత్నగర్ టిమ్స్లో మొత్తం మూడు బ్లాకులు నిర్మించాం. 300 ఐసియూ బెడ్స్తో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. రోగుల బంధువుల కోసం ప్రత్యేక ధర్మశాల ఏర్పాటు, రూ. 1200 కోట్ల వ్యయంతో టిమ్స్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ ఆసుపత్రి రెండేళ్ల క్రితమే పూర్తయ్యేది అని వ్యాఖ్యానించారు. 16 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశాం.



ఎంఆర్ఐ, సీటీ స్కాన్ సహా అన్ని డయాగ్నస్టిక్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రత్యేక వీఐపీ సూట్స్ కూడా ఏర్పాటు, కిడ్నీ సంబంధిత వ్యాధులపై ప్రత్యేక పరిశోధనలు జరిగేలా సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధిక వైద్య సిబ్బందితో కూడిన ప్రభుత్వ వైద్య వ్యవస్థగా టిమ్స్ను అభివృద్ధి చేస్తున్నాం. ప్రత్యేక రీసెర్చ్ బ్లాక్స్, అకాడెమిక్ సదుపాయాలు కూడా ఏర్పాటు, భారీ ఆడిటోరియం నిర్మాణం కూడా చేపట్టినట్లు తెలిపారు.

# ఇంటర్ విద్యలో భారీ మార్పులు

ఈ పుస్తకాల పంపిణీని జూన్ 1వ తేదీ లోపు పూర్తిచేస్తామని, గతేడాది కంటే తొందరగానే ఈసారి పంపిణీ ప్రక్రి య పూర్తిచేస్తామని ఇంటర్ బోర్డు స్పష్టంచేసింది. ఈసారి నుంచి ఏసీఈ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) పేరుతో కొత్త గ్రూపును బోర్డు ప్రవేశపెడుతోంది. జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ ఈనెల 12 నుంచే ప్రారంభమైంది.

**ఇంటర్ విద్యలో చేసిన మార్పులు ఇవే..**

- ఇకపై ఫీజిక్స్, కెమిస్ట్రీ, బొటనీ, జువాలజీలో ఇంటర్ మొదటి సంవత్సరంలోను ప్రాక్టీకల్ పరీక్షలు.
- మొదటి సంవత్సరంలో 15 మార్కులు, రెండో ఏడాది 15 మార్కులకు ప్రాక్టికల్స్.
- మ్యాథ్స్‌లో యాక్టివిటీ బేస్డ్ లర్నింగ్
- మొదటి, ద్వితీయ సంవత్సరాల్లో ఇంటర్నల్ అసెస్మెంట్‌కి ఒక్కో ఏడాదికి 15 మార్కులు కేటాయింపు.
- మ్యాథమేటిక్స్‌లో 75 మార్కులకు బదులు 60 మార్కులకు ఫైనల్ థియరీ పరీక్షలు.
- హ్యూమానిటీస్ సబ్జెక్టులోను యాక్టివిటీ బేస్డ్ లర్నింగ్‌కి 20 మార్కులు.
- ఫైనల్ పరీక్షలు 100 మార్కులకు బదులు 80 మార్కులకే నిర్వహణ.
- భాషా విభాగాల్లోనూ 100 మార్కులకు బదులు 80 మార్కులకు ఫైనల్ థియరీ పరీక్షలు, 20 మార్కులు ఇంటర్నల్ అసెస్మెంట్.

# కేంద్ర రాజకీయాల్లోకి సీబీఎన్

పని కాదు. ఆయన కేంద్ర రాజకీయాల్లోకి వెళితే సీఎం బాధ్యతలు లోకేష్ కు అప్పగిస్తారన్న ప్రచారం ఉంది. కానీ కూటమి ప్రభుత్వం నడుస్తున్న దృష్ట్యా రాజకీయంగా ఇది ఇబ్బందికర పరిణామం. ఎందుకంటే రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పదాన నడుస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు కూడా ఊపొందుకుంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లడం అనేది ఊహాజనితం అని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. అయితే రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే అనే ఒక అంశం పనిచేస్తూ ఉంటుంది.

## వరంగల్, ఖమ్మం, కరీంనగర్ కార్పొరేషన్లకు

# ఔటర్ రింగ్ రోడ్డు

ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు కావాలి. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి. సింగరేణి పరిధిలో ఉన్న అన్ని మున్సిపాలిటీలను ఒక యూనిట్‌గా అభివృద్ధి చేయాలి. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే ఖర్చు చేయాలి. ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లు, రింగ్ రోడ్లు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థలతో పాటు ఇతర అంశాలన్నీ గ్రోత్ కారిడార్లలో స్పష్టంగా ఉండాలి' అని రేవంత్ రెడ్డి సూచించారు.'తెలంగాణలో రాబోయే విమానాశ్రయాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి ప్రణాళికలు, పనులు చేపట్టాలి. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుతో ఆ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారుతాయి. ఆ విమానాశ్రయానికి కావలసిన నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌ను రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతుంది. గ్రోత్ కారిడార్లలో వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా ప్రతిదీ డిజైన్ చేయాలని స్పష్టంగా ఉండాలి. నగరాల్లో ఖర్చును తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి. లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీ వాహనాలే ఉండాలి. ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు ఉండాలి' అన్నారు.'మున్సిపాలిటీలలో సోలార్ విద్యుత్ ప్లాంట్లను నిర్మించాలి. ప్రధానంగా నగరాలు, పట్టణాల్లో రేడియేషన్ తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలి. నగరాలు, పట్టణాల్లో సమస్యలను పరిష్కరించడానికి ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఏఐ వినియోగం కోసం సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకోవాలి. భూగర్భ డ్రైనేజీ, స్మార్ట్ పోల్స్, రోడ్లు, ఎస్టీపీలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఈవీ వంటి అంశాల పైన ప్రతి చోట ఒకే విధమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి' అని ముఖ్యమంత్రి సూచించారు

## గులాబీ జోరు అందుకుంటుందా..

చేపట్టాలని కూడా డిసైడ్ అయినట్లుగా తెలుస్తోంది. అలాగే బీఆర్ఎస్ భవిష్యత్తు కార్యాచరణపై కూడా లోతైన చర్చ సాగింది అని అంటున్నారు. బీఆర్ఎస్ ని పూర్తిగా గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అధినాయకుడు కేసీఆర్ పార్టీ వర్గాలకు సూచించారు అని అంటున్నారు. గతానికి భిన్నంగా తెలంగాణా రాజకీయం మారుతోంది అని బీఆర్ఎస్ పెద్దలు గుర్తించారు. బీజేపీ తెలంగాణాలో అధికారం విషయంలో గట్టి పట్టుదలతో ఉందని కూడా అర్థం అవుతోంది. మోడీ బహిరంగ సభలో అయితే వచ్చేది బీజేపీనే అని స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇచ్చారు. బీజేపీ కనుక ఒక చోట అధికారంలోకి రావాలనుకుంటే దానికి సంబంధించి గ్రౌండ్ వర్క్ చాలా ముందుగానే రెడీ చేసి పెట్టుకుంటుంది. దానికి తాజా ఉదాహరణ పశ్చిమ బెంగాల్ లో ఆ పార్టీ ఘన విజయం. అసలు ఓటమి లేదు అనుకున్న మమతా బెనర్జీ ఓటమి పాలు అయ్యారు. దాంతో అంతకంటే బలమైన ప్రాంతీయ పార్టీల నేతలు ఎవరూ లేరని అంటున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కూడా పూర్తి స్థాయిలో అలెర్ట్ అవుతోంది అని అంటున్నారు ఇక బీఆర్ఎస్ ని బూత్ లెవెల్ నుంచి గ్రామ వార్డు స్థాయి నుంచి కమిటీలతో నింపాలని నిర్ణయించారు. అలాగే నియోజకవర్గం స్థాయి జిల్లా స్థాయి వరకూ కూడా బలమైన సమర్థులైన నాయకులతో పార్టీని పటిష్టం చేయాలని కూడా నిర్ణయించారు ఇక పార్టీ శ్రేణులలో సరికొత్త ఉత్సాహం నింపాలని రానున్న రోజులలో నేతలంతా జనంలో ఉంటూ బీఆర్ఎస్ ని పరుగులు పెట్టించాలని కూడా తీర్మానించారని అంటున్నారు. జీహెచ్ఎంసీ సహా ఏ ఎన్నికలు జరిగినా విజయమే పరమావధిగా పార్టీ పోరాడాలని కూడా నిర్ణయించారు. మొత్తానికి 2028 ఎన్నికలకు బీజేపీ రెడీ అని మోడీ గట్టిగా చెప్పి వెళ్లారు. దాంతో బీఆర్ఎస్ కూడా జోరు చేస్తోంది అని అంటున్నారు. చూడాలి మరి రానున్న రోజులలో బీఆర్ఎస్ స్పీడ్ ఏ విధంగా ఉంటుందో.

## హరీష్ పార్టీకి దూరమౌతున్నారా...

కార్యాచరణలో గానీ హరీష్ రావును పక్కన పెడుతున్నారనే అసంతృప్తి ఆయన అనుచరుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. హరీష్ రావు రాజకీయాలు భిన్నంగా ఉంటాయి. బండి సంజయ్ కుమారుడి కేసును బీఆర్ఎస్ సీరియస్ గా రాజకీయం చేస్తే హరీష్ రావు మాత్రం ఏమీ మాట్లాడలేదు. సరిగ్గా ఇటువంటి కీలక సమయంలో హరీష్ రావు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండి అమెరికా వెళ్లడం, ఆయన మౌన ముద్ర వేయబోతున్నారా? లేక పార్టీ వ్యవహారాల నుంచి కొద్దిరోజులు విరామం కోరుకుంటున్నారా? అన్న సందేహాలు పార్టీ క్యాడర్‌కు వస్తున్నాయి.హరీష్ రావు పార్టీలో అంత కంఫర్టబుల్ గా లేరని ఎక్కువ మంది నమ్ముతున్నారు. ఇటీవలి పరిణామాలు అందుకు సాక్ష్యంగా కనిపిస్తున్నాయి. కుమారుడి చదువు అనేది వ్యక్తిగత విషయమైనప్పటికీ, రాజకీయాల్లో టైమింగ్ ముఖ్యం కాబట్టి, ఆయన పర్యటన వెనుక రాజకీయ వ్యూహం కూడా ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన కొంత అసంతృప్తితో ఉన్నారని, అందుకే ఈ విదేశీ పర్యటనను ఒక సాకుగా తీసుకున్నారని ప్రత్యర్థి వర్గాలు ప్రచారం చేస్తున్నాయి.హరీష్ రావు లేని సమయంలో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికీ పార్టీ గాడిన పడకపోవడం, పార్టీ పునర్నిర్మాణం వంటి సవాళ్లతో సతమతమవుతున్న బీఆర్ఎస్ నాయకత్వానికి, హరీష్ రావు గైర్హాజరీ ఒక లోటుగానే కనిపిస్తోంది. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత పార్టీలో తన పాత్రపై ఎలాంటి స్పష్టత ఇస్తారో వేచి చూడాలి. ప్రస్తుతం ఆయన అమెరికా పర్యటన మాత్రం బీఆర్ఎస్ లో ఏదో జరుగుతోందన్న గాసిప్స్ కు మరింత ఆజ్యం పోసింది

# కాచిగూడ మున్నూరు కాపు సంఘం విద్యార్థి వసతి గృహం సేవా భావంతో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం

## మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



హైదరాబాద్ : మే 15;( వాయిస్ టూ డే): కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం , రాష్ట్ర దేవాదాయ, దర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఉచిత మేగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ మెగా వైద్య శిబిరంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ,మున్నూరు కాపు సంఘం విద్యార్థి వసతి గృహం సేవా భావంతో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. పేద ప్రజలకు మంచి ఆరోగ్య సేవలను చేదువ చేయాలని సంకల్పంతో ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వసతి గృహం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్ తెలిపారు. దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్య చంద్రారెడ్డి, కిమ్స్ సన్ షైన్ కార్డియాలజీ హెచ్ ఓ డీ డాక్టర్ శ్రీధర్ కస్తూరి మాట్లాడుతూ...ఈవైద్య పరీక్షల ద్వారా వ్యాధి లక్షణాలను ముందుగానే కనుగొని తగిన చికిత్స తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఈ ఉచిత క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిమ్స్ సన్ షైన్ కార్డియాలజీ హెచ్ ఓ డీ డాక్టర్ శ్రీధర్ కస్తూరి, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ చందర్ తేజవత్ ల ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఆర్థోపెడిక్, కార్డియాలజీ, ఆప్తమాలజీ, ఫెర్టిలిటీ కౌన్సిలింగ్, జనరల్ ఫిజిషియన్, బీపీ, జీఆర్ బిఎస్, బిఎండి, వెయిట్, 2 డిఈకో, ఈసీజీ తదితర వైద్య విభాగాల వైద్య నిపుణులు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి నివారణ చర్యలను వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక కుటుంబ సభ్యులు దడువై రాధా కృష్ణ, ఏనుగుల మాణిక్ ప్రభు మరియు మాజీ ట్రస్టీలు ఆకుల పాండురంగారావు, మంద సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ మే 15(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అనారోగ్యం కారణంగా వివిధ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న ఆనంద్ రావు, ఇప్పిలి వెంకట్రావు, మహమ్మద్ రహీముద్దీన్, వాణి, కాముని నగేష్ మంజూరైన మొత్తం మూడు లక్షల నలభై వేలు (3,40,000) రూపాయల విలువైన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ళిసీఎంర్ప్ రి అనేది మధ్యతరగతి నిరుపేద ప్రజలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ కార్యాలయంలో అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలన సంక్షేమ పథకాలు అర్హులందరికీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, శ్యామ్, నర్సింగ్, మురళి, సంపత్ గౌడ్, జయరాం, డాన్ శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సెంట్రింగ్ పనుల బందుకు పిలుపునిచ్చిన కార్మికులు

### మాజీ కార్పొరేటర్ జగన్ వాల్ పోస్టర్ ఆవిష్కరింపజేసిన గ్రేటర్ హైదరాబాద్ కార్మిక సంఘం నాయకులు

కుత్బుల్లాపూర్ మే 15(వాయిస్ టుడే): సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16వ తేదీ నుండి సెంట్రింగ్ బంద్ నిర్వహించనున్న కార్మికులు శుక్రవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆయన కార్యాలయంలో కలిసి బంద్ గూడ ప్రతులను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలకు, కార్మికులకు ఎల్లవేళలా తన మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ తాము ప్రధానంగా న్యాయమైన 12 డిమాండ్లతో బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. తమ ముఖ్యమైన డిమాండ్లలో ప్రమాద బీమా రెట్టింపు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. తిరిగిన అదనపు ఖర్చుల కారణం చేత సెంట్రింగ్ ధరలను పెంచడం ఉన్నట్లు తెలిపారు. లిఈ కార్యక్రమంలో. కుమార్. కృష్ణ. ప్రభాకర్ .జయపాల్. కేశవులు. స్వామి. రాము. సుదర్శన్. ఆంజనేయులు. మానయ్య. హనుమంతు. సాయిలు యాదవ్ బ్రహ్మానందం చారి. వెంకటేష్ శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు.

## చివరి మజిలీని గౌరవప్రధంగా నిర్వహించేలా అన్నీ సదుపాయాలను కల్పిస్తాం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్ మే 15(వాయిస్ టుడే ) : 128 – చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని వైకుంఠధామం అభివృద్ధి పనులలో భాగంగా వైకుంఠ ధామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వైకుంఠ ధామాల అభివృద్ధి ద్వారా ప్రతీ ఒక్కరి జీవితంలోని చివరి మజిలీని గౌరవప్రధంగా నిర్వహించేలా చేపట్టవలసిన ప్రహరీ గోడ, వాష్ రూమ్ ల నిర్మాణం, వాచ్మెన్ రూమ్, దహన వాటికల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, భగత్ సింగ్ వైకుంఠ ధామం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, సెక్రటరీ రెక్కి ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు విద్యా సాగర్, లక్ష్మారెడ్డి, సాగర్ రావు, సత్యనారాయణ, సాంబయ్య, ఈకే శ్రీశైలం యాదవ్, సామ్రాట్, వరప్రసాద్, మురళి, మహిళా నాయకురాలు మెహరున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్పూర్ (వాయిస్ టుడే) : నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల లేక్ వ్యూ కాలనీలో శుక్రవారం రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో నూతన బోర్లు, ట్యాంకర్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శివ, ఇంజనీరింగ్ డిఈ వెంకటరమణ, కాలనీ అధ్యక్షుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పల్లిలో చెరువులు కబ్జా.. అధికారులు మౌనమేనా..?

### హైడ్రా ఉన్నా ఆగని చెరువుల ఆక్రమణలు

### భవిష్యత్ తరాల కోసం చెరువులు కాపాడాలంటూ ప్రజల విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ మే 15(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి డివిజన్ పరిధిలోని బొబ్బఖాన్ చెరువు, సందయ్య కుంట, ఫిర్జాది కుంట, నేరెళ్ల కుంట, మల్లన్న కుంటలు క్రమంగా కబ్జాలకు గురై కనుమరుగవుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, దీంతో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. భవిష్యత్తు తరాలకు నీటి వనరులను కాపాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వంటి సంస్థను ఏర్పాటు చేసినప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం ఆక్రమణలు నిర్భయంగా కొనసాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గత ప్రభుత్వం అయిన బిఆర్ఎస్ హయాంలో స్థానిక నాయకుల కనుసన్నల్లోనే చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు చెరువులు, కుంటలను పరిరక్షించాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మాత్రం “డోంట్ కేర్” ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.గత వర్షాకాలంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అనేక కాలనీలు ముంపుకు గురయ్యాయని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులు, కుంటల్లో జరిగిన అక్రమ నిర్మాణాలను తొలగించి వాటిని పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమణల్లో ఉన్న చెరువులు, కుంటలను కాపాడి ప్రజల భవిష్యత్తును రక్షించాలని వారు కోరుతున్నారు.

## మోడీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు.. రెండు నాలుకల సర్కార్

### పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, మే 15 : మోదీ సారధ్యంలో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు, రెండు నాలుకల సర్కార్. ఎన్నికలకు ముందు ఒకలా, ఎన్నికలు ముగిసిన తర్వాత మరోలా వ్యవహరిస్తారు. నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మరోమారు మోసం చేసింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచి అతని అవకాశ వాద రాజకీయాలను మరోసారి బహిర్గతం చేశారు. పెట్రోల్, డీజిల్ ఆరు నెలల స్టాక్ ఉందని గొప్పలకు పోయి ఇప్పుడు మళ్లీ యుద్ధమే కారణమని చెప్పడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపీలుగా గెలిచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి ,బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రకటించారు. ఇప్పుడు ఎలా పెంచారో, ఎందుకు పెంచారో ప్రజలకు సమాధానం చెప్పాలి. అలాగే పెట్రోల్ డీజిల్ ట్యాక్స్ లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే ప్రజలపై భారం పడదని గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, సీతక్క ప్రగల్భాలు పలికారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా ట్యాక్స్ లను భరించి పెరిగిన ధరలను ప్రభుత్వమే భరించాలి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ పర్యటన లో పెట్రోల్ ,డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలని మోదీ చెప్పినప్పుడే ప్రజలకు అనుమానం వచ్చింది. అధికారంలో ఉండి అడ్డగోలుగా ధరలు పెంచుతూ దేశ ప్రజల నడ్డి విరుస్తున్న ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై ప్రజలు మండిపడుతున్నారు. సమీప భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విశ్వసిస్తున్నాను అని అన్నారు.

## రామాయణం కేవలం ఒక ఇతిహాసం కాదు.!

### మనిషి సంబంధాలు, భావోద్వేగాలు, నమ్మకం, త్యాగం.

బాధ, అనుబంధాల గురించి చెప్పిన ఒక గొప్ప సైకాలజికల్ జర్నీ.

ప్రముఖ సైకలాజికల్ కౌన్సిలర్ రాధికా సోమా.



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, మే 15 : రామాయణంలో ప్రతి పాత్ర ఒక ఎమోషన్ ను ప్రతిబింబిస్తుంది.సీతమ్మ అశోకవాటికలో ఎదురుచూసిన బాధ కేవలం భర్త కోసం ఎదురుచూపు కాదు, తనను అర్థం చేసుకునే ఒక మనసు కోసం ఎదురుచూపు.రాముడు అనుభవించిన వనవాసం కేవలం రాజ్యం కోల్పోవడం కాదు,ఒక్కరోజులో జీవితం పూర్తిగా మారిపోతే మనిషి మానసికంగా ఎలా నిలబడాలో చూపించిన ఉదాహరణ. కైకేయి పాత్ర మనకు ఒక సైకాలజికల్ ట్రూత్ చేబుతుంది.కొన్నిసార్లు మనిషి చెడు వల్ల కాదు... భయం, ఇంసెక్యూరిటీ,ఇన్ఫ్లుయెన్స్ వల్ల తప్పు నిర్ణయాలు తీసుకుంటాడు.లక్ష్మణుడు బౌండరీస్‌కు ఉదాహరణ, హనుమంతుడు ఎమోషనల్ సపోర్ట్‌కు ప్రతీక,భరతుడు అటాచ్మెంట్ వితౌట్ సెల్ఫిషన్స్‌ను చూపించాడు.రామాయణం మనకు ఒక ముఖ్యమైన విషయం నేర్పుతుంది.సంబంధాలు కేవలం ప్రేమతో నిలవవు,అర్థం చేసుకోవడం, నమ్మకం, మాటల నియంత్రణ, త్యాగం, ఎమోషనల్ మెటురిటి కూడా అవసరం. ఈరోజు చాలా సంబంధాలు పెద్ద కారణాల వల్ల కాదు...చిన్న చిన్న అపార్థాలు, ఇగో, మాట్లాడుకోకపోవడం వల్ల విరిగిపోతున్నాయి. అందుకే రామాయణం ఇప్పటికీ రిలీవంట్, ఎందుకంటే కాలం మారినా...మనిషి భావోద్వేగాలు మాత్రం మారలేదు.



## దుర్గ పోచమ్మ ఆలయ కమాన్ను కూలగొడితే సహించేదిలేదు

నాచారం (వాయిస్ టుడే): 108 సంవత్సరాల చరిత్ర కలిగిన దుర్గ పోచమ్మ ఆలయానికి చిహ్నంగా తార్నాకలోని స్ట్రీట్ నెంబర్ 10లో ఇటీవల 6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమాన్ను కోర్టు ఆర్డర్ ద్వారా కూలగొట్టాలని ప్రయత్నిస్తే సహించేది లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల సహకారంతో జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం కమాన్ను కూలగొట్టేందుకు వస్తున్నారన్న సమాచారంతో స్థానికులు, శ్రీ దుర్గా పోచమ్మ టెంపుల్ కమిటీ సభ్యులు కమాన్ వద్దకు చేర కుని ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికుల అంగీకారం మేరకే 108 సంవన్సరాల చరిత్ర కలిగిన దుర్గ పోచమ్మ ఆలయ ప్రతిష్టను పెంపొందించే విధంగా చందాలు వేసుకుని కమాన్ను నిర్మించడం జరిగిందని, అయితే స్థానికుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఒక అడ్వకేట్ హైకోర్టులో రిట్ పిటీషన్ ను వేసి కోర్ట్ ఆర్థర్ ద్వారా కమాన్ను కూలగొట్టిచేందుకు కుట్రలు పనుతున్నాడని ఆరోపించారు. స్థానికుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే తమ చర్యను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా పోచమ్మ టెంపుల్ కమిటీ అధ్యక్షుడు పి. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పి. హరిబాబు, ట్రెజరర్ పి. రాహుల్, జాయింట్ సెక్రటరీ పి.ఆర్ దిలీప్, జీహెచ్ఎంసీ జేఏసీ కన్వీనర్ నర్సింహ్మా, పవన్, శారద, గోపాల్ రావు, హనుమంతు, బీజేపీ నాయకులు జె వేణు, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక, ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ

కుత్బుల్లాపూర్ మే 15(వాయిస్ టుడే): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా..సిఎంసి నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ డివిజన్ కు చెందిన చోళ్ళేటి క్రిష్ణా చారి తండ్రి చోళ్ళేటి ఉపేంద్ర చారి కు రూ.1,00,000/- (ఒక లక్ష) మంజూరు కాగా... బాచుపల్లి డివిజన్ మాదేరి పద్మ భర్త మాదేరి కృష్ణ రూ.1,75,000/-(ఒక లక్షా డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా.. 125 – గాజుల రామారం డివిజన్ కు చెందిన షేక్ రిజ్వాన్ తండ్రి షేక్ హాసన్ కు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) మంజూరు కాగా ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, బొబ్బ శ్రీనివాస్, శివా నాయక్ పాల్గొన్నారు.

వాయిస్

హైదరాబాద్
శనివారం 16 మే 2026

# తెలంగాణ పోలీసు అకాడమీతో గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ అవగాహనా ఒప్పందం



పటాన్ చెరు (వాయిస్ టుడే): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి) శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట్ రామిరెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీసు అకాడమీతో అవగాహనా ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. విద్యా సంస్థలు, చట్ట అమలు సంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తూ కుదుర్చుకున్న ఈ ఎంవోయూ పత్రాలను పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ లాంఛనంగా పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు ప్రముఖులు మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. విధాన పరిశోధన, పరిపాలన అధ్యయనాలు, నాయకత్వ అభివృద్ధి, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడంలో పోలీసు శిక్షణా సంస్థలు, విద్యా సంస్థల మధ్య సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.

ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, చట్ట అమలు పద్ధతులు వంటి కీలక రంగాలలో జ్ఞాన మార్పిడిని సులభతరం చేయడం, సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం. ఈ సహకారంలో భాగంగా, రెండు సంస్థలు కలిసి పోలీసు అధికారులు, సిబ్బంది కోసం శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, చర్చాగోష్ఠులు, సమావేశాలను నిర్వహిస్తాయి. పోలీసు అకాడమీలోని శిక్షణా కార్యక్రమాలకు కె.ఎస్.పి.పి. అధ్యాపకులు తమ విద్యా నైపుణ్యాన్ని అందిస్తారు. అదే సమయంలో ఈ అవగాహన ఒప్పందం అధ్యాపకులు, నిపుణులు, వనరుల వ్యక్తుల మార్పిడికి కూడా వీలు కల్పిస్తుంది. ఈ సహకారం సైబర్ చట్టం, సైబర్ భద్రత, మానవ హక్కులు, రాజ్యాంగ చట్టం, ప్రజా విధానం, పరిపాలన, నాయకత్వం, నిర్వహణ వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. ఈ చొరవ, వృత్తిపరమైన విద్యను బలోపేతం చేయడానికి, సమకాలీన పరిపాలన, పోలీసింగ్ సవాళ్లకు అంతర్-విషయ విధానాలను ప్రోత్సహించడానికి ఉన్న ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

తొలుత, తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఇన్-సర్వీస్) జి.కవిత స్వాగతోపన్యాసం చేస్తూ, వృత్తి విద్యాభ్యాసం, ప్రజా విధాన భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థాగత భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఓడీ) పి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి కె.ఎస్.పి.పి. తరఫున జనరల్ మేనేజర్ (ప్రోగ్రామ్స్) శివాంగి శర్మ, ప్రోగ్రామ్స్ మేనేజర్ (ఎంపీపీ) శివాంగి పాండే తదితరులు హాజరయ్యారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన నరసింహ మహాయాగం

### నీలం మధు కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

పటాన్ చెరు (వాయిస్ టుడే): నీలం మధు - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హవన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. లోక కల్యాణార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి కోసం చేపట్టిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా సాగిన ఈ మహోత్సవంలో భాగంగా తొలుత ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా సాగాలని కోరుతూ విశ్వక్సేన ఆరాధనను నిర్వహించారు. అనంతరం పూజా ద్రవ్యాలను, ప్రాంగణాన్ని పవిత్రం చేస్తూ పుణ్యాహవాచనం జరిపారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకం నేత్రపర్వంగా సాగింది. పంచామృతాలు, పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించిన వేద పండితులు, అనంతరం ప్రధాన కుంభారాధన నిర్వహించి దైవ శక్తిని కలశంలోకి ఆహ్వానించారు. కార్యక్రమ పరాకాష్టగా శ్రీ సుదర్శన నరసింహ మహా యాగాన్ని వైభవంగా తలపెట్టారు. హోమ గుండంలో హవిస్సులను సమర్పిస్తూ, లోకంలోని సకల పీడలు తొలగి శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. తమ వివాహ వార్షికోత్సవం రోజున ఆధ్యాత్మిక మార్గంలో ఈ యాగం నిర్వహించిన నీలం మధు - కవిత దంపతులను విచ్చేసిన అతిథులు, బంధుమిత్రులు అభినందించారు.



## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

కూకట్‌పల్లి, మే 15(వాయిస్ టుడే): టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ రాష్ట్ర సచివాలయంలో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ గారు మంత్రికి పూలబొకే అందజేసి, శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు, బండి రమేష్‌ను అభినందించారు. కమ్మ కార్పొరేషన్ ద్వారా వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగించి పేద ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మంత్రి అందించిన ప్రోత్సాహానికి బండి రమేష్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్పొరేషన్ ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.



## మానసిక వికలాంగుల ఆశ్రమానికి కింగ్‌డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఎన్‌జీఓ సొసైటీ చేయూత

శివంపేట్ : మే 15(వాయిస్ టుడే) కింగ్‌డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ (ఖజవీ) ఎన్‌జీఓ సొసైటీ ఆధ్వర్యంలో కనుమూరి లక్ష్మీ కుమారి జ్ఞాపకార్థం శివంపేట్ మండలం దోతి విలేజ్‌లోని బేతనీయ సంరక్షణ ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న 67 మంది మానసిక వికలాంగుల కోసం వారం రోజుల ఆహార వ్యయానికి రూ.30,000 చెక్కును అందజేయడంతో పాటు పిల్లలకు టీ-షర్టు, బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలకు ఆహారం తినిపించి, అవసరమైన వస్త్రాలను అందించారు.

ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, కింగ్‌డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆశ్రమానికి సహాయం చేయడం అభినందనీయమని, అందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. కేసిఎం సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు మాట్లాడుతూ, ఇలాంటి ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసిఎం సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు, జనరల్ సెక్రటరీ సంతోష్ వర్మ, కోశాధికారి శకుంత, ఆంథోనీ ఫాదర్, ధనరాజ్ ఫాదర్, జోషఫ్ ఫాదర్, ప్రభాకర్ రెడ్డి, డేవిడ్ ప్రభాకర్, సువర్ణ, భాస్కర్, సన్నీ కుమార్, ప్రశాంత్, సత్తిబాబు, సువార్త, ఎస్తేర్ రాణి, అంజనీ, సంతోష్, భవిత, సబిత, పద్మ, రుతు, జీవన శాంతి, ప్రకాష్ వర్మ, సుధీర్ వర్మ, సాయి దేవి, స్రవంతి, మేరీ, పరిమళ, కామేశ్వరి, రాజశేఖర్ తదితరులు, కేసిఎం సొసైటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భరత్ నగర్ కాలనీలో ప్రజా సమస్యలపై కమిషనర్ సృజనతో కాలనీవాసుల ముఖాముఖి

### కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి




కూకట్‌పల్లి: మే 15(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ సర్కిల్ భరత్ నగర్ కాలనీలో శుక్రవారం ఉదయం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కాలనీ సంక్షేమ సంఘం, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాలనీలో నెలకొన్న శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, గార్బేజ్ లిఫ్టింగ్ వంటి పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు. అదేవిధంగా కాలనీలో రాకపోకలకు ఇబ్బందిగా మారిన రహదారి సమస్య, కాలనీ నుంచి బయటకు వెళ్లే మార్గం, నిరుపయోగంగా ఉన్న పీ ఌ టీ కాలనీ ప్రాంత సమస్యలపై కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కమిటీ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్, యోగా సభ్యులు, స్థానిక మహిళలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 20న మెడికల్ షాపుల బంద్‌కు మద్దతు ఇవ్వండి

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి

### తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్

హైదరాబాద్, మే 15: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చేపట్టిన దేశ వ్యాప్త బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట అధ్యక్షుడు డాక్టర్ గీసూలాల్ జైన్ తెలిపారు. మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని, పార్లమెంట్‌లో తమ సమస్యను ప్రస్తావించి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కెమిస్ట్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ మేనేజింగ్ డైరెక్టర్ శోభనారెడ్డితో మాట్లాడి బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని మెడికల్ షాపులను మూసివేసి బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇ-ఫార్మసీ, ధరల సమస్యను పరిష్కరించి, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్, సంజయ్ కుమార్ మోడీ, ఆనంద్ కుమార్ గౌడ్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.




## 10 అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది : ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, మే 15( వాయిస్ టుడే ): కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని,అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కాంగ్రెస్ నాయకులకు పాలించడం చేతకావడం లేదని,ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయట్లేదన్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో శుక్రవారం పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోవడంతో, సంక్షేమ ఫలాలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.రైతుభరోసా అందక, రుణమాఫీ కాక, ధాన్యం కొనుగోళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.అదేవిధంగా విద్యార్థులు, యువత, మహిళలు, కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనను గుర్తు చేసుకుంటూ చేసిన తప్పుకు బాధపడుతున్నారని వివరించారు.అసెంబ్లీ ఎన్నికలు 2028లో లేదా 2029లో, ఎప్పుడొచ్చినా కూడా గతంలో మాదిరిగా కాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రుల దిమ్మెతిరిగేలా 10 సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఇందుకుగాను మనమందరం కూడా మరింత సంఘటితంగా ముందుకు సాగుదామన్నారు. ఇప్పుడు అంతటా కూడా డిజిటల్ యుగం నడుస్తున్నదని,ఆ బాటలోనే బీఆర్ఎస్ ముందుకు వెడుతూ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా మొదలుపెట్టాలని నిర్ణయించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పార్టీ అధినేత నిర్ణయాన్ని,ఆదేశాన్ని స్వాగతిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేస్తూ బీఆర్ఎస్ ను మరింత శక్తివంతం చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి గా నియమితులైన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిని ఎంపీ వద్దిరాజు శాలువాతో సత్కరించారు.




## 128 కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు

### ముగ్గురు అంతర్రాష్ట్ర నిందుతులు అరెస్టు

ఖమ్మం క్రైమ్, మే 15( వాయిస్ టుడే): వైరా ఏసీపీ సారంగపాణి. వివరించిన సమాచారం మేరకు శుక్రవారం వైరా ఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద అంజనేయస్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళ్తుండగా, రోడ్డుపక్కన ఐదు గోనె సంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. వారిని తనిఖీ చేయగా, ఐదు గోనె సంచులలో మొత్తం 60 ప్యాకెట్లలో సుమారు 64 లక్షల రూపాయల విలువ చేసే 128 కిలోల ఎండు గంజాయిని ఒరిస్సా లోని మల్కనగిరి ప్రాంతం నుండి తమిళనాడు కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, రవాణా, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలపై ఖమ్మం కమిషనరేట్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నారు.



## వ్యవసాయ మార్కెట్‌ను తనిఖీ చేసిన మాజీ మంత్రి గంగుల

కరీంనగర్,మే 15(వాయిస్ టుడే): మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేడు సందర్శించారు.మొక్కజొన్న కొనుగోళ్ల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.గత 15 రోజులుగా తాము మార్కెట్ కు తీసుకొచ్చిన ధాన్యాన్ని మార్క్ ఫెడ్ కొనుగోలు చేయడం లేదని ఈ సందర్భంగా రైతులు గంగుల కమలాకర్ కు మొర పెట్టుకున్నారు.మార్కెట్ లో అసౌకర్యాలతో పాటు దొంగల బెడద ఉందని,తాగేందుకు తాగు నీరు,ఎండ నుంచి రక్షణకు నీడ కూడా లేదని వాపోయారు.దీంతో గంగుల కమలాకర్ మార్కెట్ అధికారులతో ఫోన్ లో సంప్రదించి గత 15 రోజులుగా మక్కలను కొనుగోలు చేయక పోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు.అకాల వర్షాలు పడే ప్రమాదం ఉందని కావున యుద్ధప్రాతిపదికన మక్కలను వెంటనే కాంటా పెట్టి,సరిపడా లారీలు పెట్టి గోదాంలకు తరలించాలని డిమాండ్ చేశారు.లేకుంటే రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాం సుంధర్ రెడ్డి,మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ లు పొన్నం అనిల్,ఏనుగు రవీందర్ రెడ్డి,తిరుపతి నాయక్, సుంకిశాల సంపత్ రావు,గోనె నర్సయ్య,మంద రాజమల్లు,అరే శ్రీకాంత్,పబ్బతి రంగారెడ్డి,జువ్వాడి రాజేశ్వర్ రావు, రైతులు పాల్గొన్నారు.




## ప్రజా భవనం ముందు ఉద్యమకారుల నిరసన

### ప్రభుత్వం సానుకూల స్పందన

ఖమ్మం, మే 15( వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని వివిధ జిల్లాలో ఉన్న ఉద్యమకారులందరూ హైదరాబాద్ ప్రజా భవన్ ముందు నిరసన చేశారు .ప్రభుత్వం అన్ని జిల్లాల్లో తెలంగాణ ఉద్యమకారుల ను అక్రమ అరెస్ట్ లు చేసినా కూడా పెద్ద ఎత్తున ఉద్యమకారులు ప్రజా భవన్ దగ్గరికి వెళ్లారు .ఈ క్రమంలో నిరసన చేస్తున్న ఉద్యమకారులను పోలీస్ అధికారులు ప్రజాపాలనలో వినతి పత్రాలను స్వీకరిస్తున్న (తీసుకుంటున్న) అధికారి చిన్నారెడ్డి దగ్గరకు తీసుకొని వెళ్లారు . ఆయన సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి కి లెటర్ రాశారు . ఆ లెటర్ ను తీసుకొని ఉద్యమకారుల ప్రతినిధులను వెంటబెట్టుకుని పోలీసులు తమ వాహనంలో సెక్రటేరియట్ కి తీసుకెళ్లి ఆరవంతస్తులో ఉన్న సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి దగ్గరికి తీసుకెళ్లారు . ఆయన ఉద్యమకారులతో మాట్లాడి వారి ఆవేదనను విని ,ముఖ్యమంత్రి ఆదేశానుసారం చర్చలు జరిపారు . ఈ సమస్య ఆల్రెడీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో కూడా ఉందని ఒక వారం రోజులలో కమిటీని ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ జూన్ 2 లోపల స్పష్టమైన ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , బచ్చల పద్మాచారి , కేలోత్ రవిచంద్ర చౌహాన్ , మొతుకురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , ఉపేందర్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంతలక్ష్మి , నల్లా స్వరూప , ధనలక్ష్మీ , కమలమ్మ , ఆకారపు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు .

## తప్పుడు వార్తలతో రైతుల్లో ఆందోళన సృష్టించవద్దు

### రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, మే-15(వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు.జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు.యాసంగి సీజన్ 2025-26లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్ నిల్వలు, పరిమిత అన్‌లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు.జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు.

జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.

## ఘనంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్పొరేటర్ అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు



కరీంనగర్, మే 15(వాయిస్ టుడే): కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ అంజన్ కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు నగరంలోని పలు ప్రాంతాల్లో పుట్టినరోజు కేక్ కట్ చేయడంతో పాటు అన్నదానాలు మజ్జిగ పంపిణీ మిఠాయిల పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపట్టి అంజన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ భాగంగా అంజన్ కుమార్ కార్పొరేటర్‌గా,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు.డివిజన్ అభివృద్ధితో పాటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కరీంనగర్ నగరంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,25 డివిజన్ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్,మల్లికార్జున రాజేందర్, వరాల నరసింగం,సరిల్ల ప్రసాద్, పడిశెట్టి భూమయ్య,చాడగొండ బుచ్చిరెడ్డి,పర్వత మల్లేశం,గుమ్మడి రాజకుమార్, కాంతార జగన్ రెడ్డి,ఆకుల ఉదయ్,కల్లపల్లి బాలరాజు,గంట శ్రీనివాస్,మడుపు మోహన్, గడ్డం శ్రీరాములు,దుగ్గ మహేందర్,బొమ్మ ఈశ్వర్ గౌడ్ మహమ్మద్ ఇమ్రాన్,పెంట శేఖర్,నాయకులు కంకణాల అనిల్ కుమార్,అహ్మద్ అలీ,ఫహద్,శ్యాం సుందర్ రెడ్డి, సిరిపురం మనోజ్ కుమార్, పిట్టల సంతోష్,ఇమ్రాన్ గని,ఆసిఫ్, సర్వర్,మహమ్మద్ ఇమ్రాన్,కొండా హరీష్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పర్వత మల్లేశం, హస్తపురం తిరుమల,రమేష్,శ్రీధర్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్,దుబ్బాసి కుమార్, పొన్నం శ్రీనివాస్,యాస్వాడ రాజు, జేరిపోతుల వాసు నేహాల్ అహ్మద్,వంగల విద్యాసాగర్, ఆకుల ఉదయ్,ఎస్ ఏ మోసిన్,బొబ్బిలి విక్టర్,అబ్దుల్ రహమాన్, మాదాసు శ్రీనివాస్, వసీం, నాగుల సతీష్, కుంభాల రాజకుమార్,మూల జైపాల్, ఆనంద్,గడప శ్రీనివాస్, అమీర్, మంద మహేష్, ఊకంటి రవీందర్ రెడ్డి,కూన దామోదర్,బషీరుద్దీన్,చర్ల పవన్, బొమ్మ ఈశ్వర్ గౌడ్,గడ్డం శీను, పొన్నం శ్రీనివాస్, గడ్డం శ్రీరామ్,దుబాసి కుమార్, కలీముద్దీన్, సింగిరెడ్డిరాంరెడ్డి, స్వప్నశ్రీ,అందే శంకర్, లాయికు,మాజీద్ అలీ ఖాన్, ఇరుముల్ల మల్లేశం, ఒత్తిని చంద్రయ్య గౌడ్, హస్తపురం రమేష్, సుదర్శన్, దండిరవీందర్, పాషా, మంద మహేష్ పాల్గొన్నారు.



## కవ్వంపల్లిని కలిసిన కొత్త కాంగ్రెస్ మండల అధ్యక్షులు

మానకొండూర్, మే 15(వాయిస్ టుడే): నూతనంగా నియామకమైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి నియామకాలపై కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పార్టీ మండల అధ్యక్షులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సునీల్,బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మాజీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ముస్కు ఉపేందర్ రెడ్డి,పార్టీ నాయకులు ఇటీవల తాళ్లపల్లి సంపత్ గౌడ్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి,అలువాల కోటి, ఎం.ఓదెలు గౌడ్,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి,బండి మల్లేశం,వి.శ్రీనివాస్ గౌడ్, కోంద్ర సురేష్,బైర సంతోష్,శానగొండ శ్రావణ్ కుమార్,మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ను బర్త్ ఆఫ్ చేయాలి

ఖమ్మం, మే 15: మైనర్ బాలికకు బలవంతంగా మద్యం తాగిపించి అత్యాచారం చేశాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై హైదరాబాద్ లోని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఈనెల 8వ తేదీన పోక్సో కేసు నమోదు అయింది. ఈ కేసు నమోదయి ఐదు రోజులు కావస్తున్న నేటికీ పోలీసులు ఇప్పటివరకు బండి భగీరథ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, జి రామయ్య, లక్ష్మణ్, అన్నారు.దఈ రోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు దగ్ధం చేయడం జరిగింది అనంతరం శిరోమణి జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే బీజేపీ ప్రభుత్వం,చట్టం ప్రకారం ఎందుకు అరెస్ట్ చేయడం లేదని,పోక్సో కేసు నమోదైతే వెంటనే అమ్మాయి వాయిస్ ను జడ్జి ముందు రికార్డు చేయాలని, నేరారోపణ ఎదుర్కొంటున్న నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారించాలని నిబంధనలు ఉన్నా పోలీసులు అటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది అని,ధర్మం కోసం, దేశం కోసం అరెస్ట్ కాకుండా ఆపుతున్నారా అని అన్నారు.గతంలో కూడా బండి సాయి భగీరథ చదువుకుంటున్న కాలేజీలో విద్యార్థుల్ని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేశాడని భౌతిక దాడులకు పాల్పడ్డాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అటువంటి ఘటనకు సంబంధించిన వీడియోలు ఫోటోలు సాక్షధారలుగా పెద్ద ఎత్తున వచ్చాయి. ఇప్పుడు మైనర్ బాలికను హత్యాచారం చేశాడని కేసు నమోదు అయింది.ఈ కేసు నుండి తప్పించుకోవడం కోసం బండి సాయిభగీరథ కరీంనగర్ లో సదరు బాలికపై హనీ ట్రాప్ చేసిందని కేసు పెట్టాడు. ఆరోపణలను చట్టం ముందు ధైర్యంగా ఎదుర్కోవడం చేతకాక ఇలాంటి కౌంటర్ కేసులు పెట్టడం దుర్మార్గం. బండి సంజయ్ అతని కుమారుడు భగీరథ తన ఆర్థిక, రాజకీయ, అంగ బలాన్ని ఉపయోగించి ఈ కేసును ఎలా అయినా మాఫీ చేయాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారు. సాక్షాత్తు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన కుమారుడిపై మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు వస్తే స్వచ్ఛందంగా ఆ పదవికి రాజీనామా చేయాల్సింది పోయి అదొక రాజకీయ కుట్ర అని ప్రకటించడం తన బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుంది.

బిల్కీస్ భానో అత్యాచార నిందితులను విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించింది. వారు విడుదలయ్యాక బిజెపి నాయకులు సన్మానాలు కూడా చేశారు. మహిళలపై బాలికలపై అత్యాచారాలు చేసిన ఆశారాంబాపు, డేరాబాబా లాంటి అనేకమంది అత్యాచార నిందితులకు సంవత్సరాల తరబడి పెరోల్ ఇచ్చి కాపాడుతున్నారు. బిజెపి ప్రజా ప్రతినిధులు నాయకులపై ఇలాంటి ఆరోపణలు వస్తే కనీసం విచారణ కూడా చేయడం లేదు. ఇది బిజెపి పార్టీ చెప్పే "బేటి బచావో బేటి పడావో" అసలు నినాదాన్ని తేటతెల్లం చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఈ ఘటనపై వెంటనే స్పందించి అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. బాధిత మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత ఇవ్వాలని, కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం హోంశాఖ సహాయ మంత్రి గా ఉన్న బండి సంజయ్ ను వెంటనే భర్త రఫ్ చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామని వారు అన్నారు.





## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం..

ఖమ్మం, మే 15( వాయిస్ టుడే ): జనం ఓట్లు వేసి గెలిపిస్తే ఆ జనంపైనే ప్రతి రోజూ ధరలు వేస్తున్న మోడీ ప్రభుత్వానికి సిగ్గు వుండాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ విమర్శించారు శుక్రవారం చీూ రోడ్ పై పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని నిస్సిగ్గుగా తాకట్టు పెట్టడం బిజెపి ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. దేశభక్తి పేరుతో దేశ సంపదను, దేశ ప్రభుత్వ రంగాలను, లాభాల్లో వున్న పరిశ్రమలను అమ్మాలని మోడీ ప్రభుత్వం నిర్ణయం చేయడం పెద్ద దేశద్రోహం అని అన్నారు. ప్రతి రోజు పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం అత్యంత దుర్మార్గం అని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారాలు వేయడమే ప్రథమ కర్తవ్యంగా మోడీ ప్రభుత్వం పని పెట్టుకుంది అని విమర్శించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికలు కాగానే భారాలు వేశారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం వచ్చే నాటికి లీటరు ధర 60 రూపాయలు వుంది అని నేడు పెంచిన 3 రూపాయలు ధరతో ఖమ్మం నగరంలో ఒక లీటరు పెట్రోలు ధర 110 రూపాయలు పెరిగింది అని దుయ్యబట్టారు. రాబోయే కాలంలో పెట్రోల్ ధర లీటరు 200 రూపాయలు పెంచే వరుకు మోడీ నిద్ర పోడు అని ఎగతాళి చేశారు. వెంటనే ధరలు తగ్గించకపోతే ప్రజలు సరియైన టైం లో బుద్ధి చెప్పటం ఖాయం అని హెచ్చరించారు.

## పుస్తక పఠనంతోనే సంపూర్ణ మూర్తిమత్వ వికాసం

### ప్రధానోపాధ్యాయురాలు తిరునగరి స్వాతి



తొర్రూరు, మే 15 వాయిస్ టుడే : తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన .... ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విద్యాశాఖ ఆదేశాలతో ఈనెల 11వ తేది నుండి 17 తేది వరకు ప్రతి పాఠశాలలో తెలంగాణ విద్యావారోత్సవాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగానే శుక్రవారం ఐదవ రోజు పాఠశాల గ్రంథాలయం ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని రూపొందించారు.తన పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల నుద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరునగరి స్వాతి మాట్లాడుతూ,బాల సాహిత్యం చదివే అభిరుచికి చిన్ననాట నుండే బీజం పడాలి.అందుకోసం వారి తోబుట్టువులు, రక్తసంబంధీకులు తరచూ వారికి బాల సాహిత్య పుస్తకాలను బహూకరించాలన్నారు. ఇందువల్ల చక్కటి సత్కాలక్షేపంతో పాటు,క్రమశిక్షణ,సజ్జన సాంగత్యం,వ్యక్తిశీల నిర్మాణం తద్వారా జ్ఞానాభివృద్ధి,మనోవికాసం దిశగా సంపూర్ణ మూర్తిమత్వాభివృద్ధికి బీజం పడుతుంది. తాము చదువుకొనే పూర్వపు రోజుల్లో చందమామ, బాలమిత్రలాంటి బాలసాహిత్య పుస్తకాలను ఆయా పాఠశాల గ్రంథాలయంలో విధిగా విద్యార్థులకు అందుబాటులో ఉంచేవారన్నారు.అందుచేత తమ పాఠశాలలో వందలాది బాలసాహిత్య గ్రంథాలు అందుబాటులో ఉంచామన్నారు.అలాగే ప్రతి ఇంటిలోనూ ఈ పుస్తకాలు తప్పనిసరిగా ఉండేవని, వీటి ఆధారంగా బామ్మలు చక్కటి కథలు పిల్లలకు వినిపించి వారిలో వినికిడిశక్తిని,నీతి గ్రాహ్యతను పెంచేవారనీ,ఇదే సంప్రదాయాన్ని తమ ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఆచరించేలా చూడాలని సూచించారు. ఈ రోజు పాఠశాల ప్రాంగణంలో ఉత్తమ బాల సాహిత్య పుస్తకాలను విద్యార్థులకందించి సామూహిక పఠనం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## బండి భగీరథను అరెస్టు చేయాలి

తొర్రూరు, మే 15 వాయిస్ టుడే : మైనార్టీ తీరని అమ్మాయి మోసం చేసి పోస్కో కేసులో బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. బండి భగీరద్ ను అరెస్టు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూర్ బస్సు స్టాండ్ వద్ద నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అనే సూత్రం అపహాస్యం అవుతుందని, సామాన్యుడికో న్యాయం మంత్రి కొడుకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. చట్టాలను గౌరవిస్తూ సమాజానికి ఆదర్శశీ ఉండాల్సిన కేంద్ర మంత్రి తప్పించుకునే ప్రయత్నం చేయటం సిగ్గుచేటని అన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవటానికి హనీ ట్రాప్ అంటూ మైనర్ అమ్మాయి పైన ఉల్టా కేసు నమోదు చేయించటం అనైతికమని అన్నారు. అమ్మాయిలను అత్యాచారం చేసిన వ్యక్తులను పట్టుకుని ఎన్కౌంటర్లు చేసిన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపై స్పందించి తనపై వస్తున్న ఆరోపణలను ప్రజల ముందు నివృత్తి చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తన కొడుకు తప్పును కప్పిపుచ్చుకోవడానికి హిందూ మతాన్ని ఉపయోగించటం, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బండి సంజయ్ ని కేంద్ర మంత్రిగా బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ కేంద్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బండి భగీరథను రక్షిస్తున్నాయని ఆరోపించారు . టియుసిఐ ఏరియా నాయకులు మాచర్ల మురళి మంగళపల్లి కరెంటు రామస్వామి, పి వై ఎల్ నాయకులు పాడియా సురేందర్, వెంకన్న, సత్యం,మహిళా సంఘం నేతలు లింగమ్మ ,సుశీల తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు.



## ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడికి పిలుపు తెలంగాణ ఉద్యమకారుల అరెస్ట్

కరీంనగర్,మే 15(వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమకారుల జేఏసి పిలువు మేరకు ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడికి పిలుపు నిచ్చిన సందర్భంగా తెలంగాణ జేఏసీ కరీంనగర్ జిల్లా చైర్మన్ బొత్త వెంకటమల్లయ్య కరీంనగర్ పట్టణం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్ లను ముందస్తు చర్యగా కరీంనగర్ రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల హామీల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి నివాస స్థలాలు,పెన్షన్,ఆరోగ్య కార్డులు తదితరులు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆరు గ్యారంటీల్లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం వంటి అంశాలను చేర్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందరికి చేసినట్టుగానే మోసం చేసి మొండి చేయి చూపిందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పునావృత్తం చేస్తుందని గత ప్రభుత్వంకు పట్టినగతే కాంగ్రెస్ కు పడుతుందని వారు శాపనార్థాలు పెట్టారు.ఎద్దేడిసిన ఎవుసం రైతేడిసిన రాజ్యం రాణించవనట్లు స్వరాష్ట్రం సాధన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి పోరాడిన తెలంగాణవాదులను విస్మరిస్తే ఈ ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు దుయ్యబట్టారు.అరెస్టులు, నిర్బంధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తే తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు,ఉద్యమకారులు సిద్ధమౌతున్నారని ఇకనైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు ప్రక్రియ ప్రారంభించాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ప్రజాఉద్యమంగా రగిలిస్తామని ఈ సందర్భంగా కరీంనగర్ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ బొత్త వెంకటమల్లయ్య, ఉద్యమకారుల ఫోరం నగర అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## పెన్షన్ లైవ్ అతెంటికేషన్ త్వరితగతిన పూర్తి చేసుకోండి

**- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునస్వామి**



జమ్మికుంట, మే 15 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న పెన్షన్ అతేంటికేషన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినట్లు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు నుంచి వచ్చే నెల 15వ తారీకు వరకు 30 రోజుల గడువులో లబ్ధిదారులు అయినటువంటి వృద్యాప పింఛను, వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్, చేనేత పెన్షన్, కల్లుగీత కార్మికుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ ,ఇతరత్ర పెన్షన్లకు సంబంధించినటువంటి లబ్ధిదారులు తమ యొక్క ఆధార్ కార్డును తీసుకొని మీ వార్డ్ ఆఫీసర్లను కలిసినట్లైతే వారు తమ మొబైల్ లో లైవ్ అతేంటికేషన్ వాళ్ల ఫేస్ అతేంటికేషన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మీ వార్డులలో అందుబాటులో ఉన్నటువంటి వార్డ్ ఆఫీసర్స్ మీకు నమోదు చేస్తారన్నారు. అందరికీ ఆ వార్డ్ యొక్క ఒక స్థలంలో మీరందరూ వచ్చి సర్వేను చేయించుకోవాలని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ లు సక్రమంగా అందించడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పెన్షన్ దారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను ఆయన విజ్ఞప్తి చేశారు.



## గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన బార్ అసోసియేషన్

కరీంనగర్,మే 15(వాయిస్ టుడే):జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మర్యాదపూర్వకంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్,సభ్యులు కలిశారు.ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జనరల్ సెక్రటరీ సిహెచ్ కిరణ్ కుమార్,కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కళ్ళేపల్లి లక్ష్మయ్య,గాండ్ల శ్రీనివాస్ అడ్వకేట్,బొమ్మకంటి వెంకటేష్ అడ్వకేట్,సిలివేరి అజయ్ కుమార్ అడ్వకేట్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ తల్లి శకుంతలకు గుండెపోటు



కరీంనగర్,మే 15(వాయిస్ టుడే): కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తల్లి శకుంతలకు గుండె పోటు వచ్చింది. బండి సంజయ్ కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ తరలించి గచ్చిబౌలిలోని మెడికవర్ ఆసుపత్రిలో చేర్చారు.శకుంతలకు గుండెకు స్టంట్ వేసి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.మెడికవర్ ఆసుపత్రికి చేరుకున్న బండి సంజయ్అమ్మ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్,సిఎన్జి ధరలు తగ్గించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్**

**స్థానిక గీతా భవన్ చౌరస్తాలో ఆటోను లాగుతూ వినూత్న నిరసన**



కరీంనగర్, మే 15(వాయిస్ టుడే): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్,సిఎన్జి ధరలు పెంచి సామాన్య ప్రజలకు షాక్ ఇచ్చిందని,ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం దేశ ప్రజలపై పెను భారం మోపారని,పెంచిన పెట్రోల్,డీజిల్, సిఎన్జి ధరలు తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.స్థానిక గీత భవన్ చౌరస్తాలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్,డీజిల్,సిఎన్జి ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆటోను లాగుతూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయిన వెంటనే దేశ ప్రజలపై పెను భారం మోపే విధంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ సిఎన్జి ధరలు పెంచిందన్నారు.ఎన్నికలకు ముందు కేంద్ర మంత్రులు,దేశంలో ధరలు పెంచబోమని ఉత్తర కుమార ప్రగల్బాలు పలికారని,ఇప్పుడు ఏం సమాధానం చెప్తారు అన్నారు.ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధర పెరుగుదల మూలంగా హోటళ్లలో రెట్టింపు ధరలు తీసుకుంటున్నారని వినియోగదారులపై ప్రతినిత్యం పెను భారం పడుతుందన్నారు. ఓట్లు వేయించుకొని ప్రజల జేబులకు బిజెపి ప్రభుత్వం చిల్లులు పెడుతుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు ఎప్పుడూ కూడా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించలేదన్నారు.అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగితే దేశ ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రమే అదనపు భారాన్ని భరించాల్సి ఉందన్నారు.పెట్రోల్ లీటర్కు రూ 3.50 పైసలు,డీజిల్ లీటర్కు రూ 5:00, సిఎన్జి కిలో రెండు రూపాయలు,గ్యాస్ బండ కమర్షియల్ వెయ్యి రూపాయలు ధరల పెంపు వల్ల నిత్యవసర వస్తువుల ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.ఈ పెంపు వల్ల అన్ని రంగాలపై ప్రభావం చూపుతుందన్నారు.ఆటోలు,టాక్సీలు, లారీలు,బస్సు చార్జీలు పెరిగే అవకాశం ఉందన్నారు.దీంతో పేద సామాన్య ప్రజలపై అదనంగా రవాణా చార్జీల భారం పడుతుందన్నారు.కేంద్రం తీరుతో సామాన్యుడి ఇంటి బడ్జెట్ తలకిందులు అవుతుందన్నారు.కూరగాయలు,పండ్లు, పాలు తదితర ఖర్చులు పెరుగుతాయన్నారు.ప్రతి ఏటా సంపన్నులకు రాయితీలు ఇస్తూ,ప్రజలపై పేను భారాలు మోపుతున్నారు. కార్పొరేట్లకు ప్రతి ఏటా లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నారని,సామాన్యుడిపై పెట్రో బాంబు పేల్చడం తగదన్నారు.కేంద్రంలో 12 సంవత్సరాల బిజెపి పాలనలో సామాన్యులకు ఉపయోగపడే చట్టాలు, పథకాలు ఏ ఒక్కటి తీసుకురాలేదన్నారు. అచ్చేదిన్ ఆగయా అంటూ ఊదరగొడుతున్నారని దేశ ప్రజలు బిజెపి పాలనలో సచ్చే దినాలు వచ్చాయన్నారు. దేశంలో గంటకో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడని,నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుందన్నారు.బిజెపి పాలనపై విసిగి వేసారి పోయిన ప్రజలు పోయిన లోక్సభ సార్వత్రిక ఎన్నికల్లో 303 పార్లమెంటు స్థానాల నుండి బిజెపిని 240 స్థానాలకు దింపారని గుర్తు చేశారు.ఇలాగే ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కొనసాగిస్తే రాబోయే ఎన్నికల్లో దేశ ప్రజలు బిజెపికి కర్రు కాల్చి వాత పెడతారన్నారు.పెంచిన పెట్రోల్, డీజిల్,సిఎన్జి ధరలు వెంటనే తగ్గించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం,జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్,జి రాజేశం,జిల్లా నాయకులు తిప్పారపు సురేష్,రాయికంటి శ్రీనివాస్,గజ్జల శ్రీకాంత్, పుల్లెల మల్లయ్య,పున్నం రవి,కాంపెల్లి అరవింద్,బోడ మోహన్,ఆవుల రాజయ్య, రాకేష్,సందేశ్, సన్నీ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: జిల్లా ఎస్పీ మహేశ్ బి. గీతే

**ధర్మారంలో కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లును తనిఖీ చేసిన పోలీసులు**



కోనరావుపేట, మే 15 (వాయిస్ టుడే): రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం సేకరిస్తుందని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బి. గితే అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, స్థానిక రైస్ మిల్లును ఎస్పీ గారు సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం, రవాణా ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ.. వర్షాల సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది మరియు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ కోరారు.



## కిరాణా దుకాణంలో పి డి ఎస్ బియ్యం నిల్వలు - కేసు నమోదు

హుజూరాబాద్ మే 15 (వాయిస్ టుడే): హుజూరాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గల ఒక కిరాణా షాప్ లో పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నాయని విస్తృత సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం హుజురాబాద్ పట్టణంలోని క్యాస రమేష్ కిరాణా దుకాణంలో పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నాయి అన్న సమాచారంతో పోలీసులు తనిఖీ చేయగా సుమారు ఐదున్నర క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సివిల్ సప్లై శాఖ వారికి అందజేసి సదరు వ్యాపారిపై సెక్షన్ 6ఏ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై ఫుడ్ ఇన్స్పెక్టర్ వినోద్ మరియు హుజురాబాద్ టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ స్థాయిలో కరీంనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు

**జిల్లా గ్రంథాలయం ద్వారా నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవం**

**హాజరైన నగర మేయర్, సుడా చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, అడిషనల్ కలెక్టర్**



కరీంనగర్,మే 15(వాయిస్ టుడే): హైదరాబాద్ స్థాయిలోనే కరీంనగర్ జిల్లాలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే,ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో విద్యారంగానికి అవసరమైన మౌలిక వసతులు,వనరులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు.ఉద్యోగ శిక్షణ కోసం యువత హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేలా జిల్లాలోనే ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుని గ్రంథాలయ సంస్థ ద్వారా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.నిరుద్యోగ యువత,విద్యార్థులు జిల్లా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన కలెక్టర్, పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. యువతలో రీడింగ్ కల్చర్ మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.స్మార్ట్ సిటీ నిధులతో రూ.7 కోట్ల వ్యయంతో చేపట్టిన జిల్లా గ్రంథాలయానికి నూతన భవనం సిద్ధమైందని వెల్లడించారు.త్వరలోనే భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ అవసరం ఉన్నా తమను సంప్రదించవచ్చని సూచించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానం, విజ్ఞానం,వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ చదువుకు మనిషి గౌరవాన్ని, ఆర్థిక స్థితిగతులను మార్చగల శక్తి ఉందని అన్నారు. గ్రంథాలయం నాలెడ్జ్ హబ్‌లా పనిచేస్తోందని,విద్యార్థులు, నిరుద్యోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. తాను చదువుకునే రోజుల్లో నిత్యం పుస్తకాలు చదివేదాన్నని, వాటి ద్వారా ఎంతో జ్ఞానం పెరిగిందని చెప్పారు. పలువురు గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. జిల్లా కలెక్టర్,మేయర్,సుడా చైర్మన్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ కలిసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల సౌకర్యార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ వారు అందించిన 8 కూలర్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే మహేశ్వర్,స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ,గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులు,విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణానికి మహర్ధశ

**యూసీఎఫ్ కింద మూడు ప్రాజెక్టులకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం**

**రూ.895 కోట్ల మంజూరు ప్రతిపాదనలకు ఓకే**

**ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి**

**కరీంనగర్ మేయర్ పదవి బీజేపీకి అప్పగిస్తే వరద నిధులు పారిస్తానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన బండి**

**యూసీఎఫ్ స్కీంలో కరీంనగర్ ను చేర్చాలని విజ్ఞప్తి**

**సంజయ్ విజ్ఞప్తికి కేంద్రం సానుకూల స్పందన**

**వెంటనే ప్రతిపాదనలు పంపాలని రాష్ట్రాన్ని కోరిన కేంద్రం**

**కేంద్రం సూచన మేరకు ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం**

**కరీంనగర్‌కు రానున్న కేంద్ర అధికారుల బృందం**




కరీంనగర్, మే 15(వాయిస్ టుడే): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు మహర్ధశ పట్టనుంది.స్మార్ట్ సిటీ పేరుతో ఇప్పటికే కరీంనగర్ కు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తాజాగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద మరో మూడు ప్రాజెక్టులకు సూత్రప్రాయ ఆమోదం తెలిపింది.వీటి మొత్తం విలువ రూ.895 కోట్లు.అందులో భాగంగా పట్టణ రవాణా మెరుగుదలకు మోడల్ రోడ్లు, జంక్షన్లు,స్కైవాక్‌లు,నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాలతోపాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల నిర్మాణం, అభివృద్ధి కోసం రూ. 700 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించింది. అట్లాగే వర్షపు నీటి కాలువల నిర్మాణం,పునరావాసం,వరద నివారణ చర్యల కోసం రూ.130 కోట్లు కేటాయించనుంది.అట్లాగే కరీంనగర్‌లో సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ రూ.65 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసింది.కేంద్ర గృహ నిర్మాణ,పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అపెక్స్ కమిటీ ఇటీవల ఢిల్లీలో సమావేశమై ఈ ప్రతిపాదనలపై చర్చించి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. అందులో భాగంగా కమిటీ ఆదేశాల మేరకు కేంద్ర అధికారుల బృందం కరీంనగర్ కు రానుంది.కరీంనగర్ లో పర్యటించడంతోపాటు స్థానిక అధికారులతో సమావేశం కానున్నారు.యూసీఎఫ్ స్కీంలో కరీంనగర్ ను చేర్చడంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన క్రుషి ఫలించింది.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీకి అప్పగిస్తే నిధులు వరద పారిస్తానంటూ బండి సంజయ్ హామీ ఇచ్చారు.కరీంనగర్ ప్రజలు మేయర్ పదవిని కాషాయ పార్టీకి అప్పగించడంతో ఇచ్చిన నిధులు తీసుకురావడంపైనే ద్రుష్టి సారించారు.అందులో భాగంగా ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధుల కింద కార్పొరేషన్ కు రూ.10 కోట్లు మంజూరయ్యాయి.దీంతోపాటు స్మార్ట్ సిటీ లో భాగంగా కార్పొరేషన్ కు రూ.70 కోట్లు వచ్చాయి.కరీంనగర్ రూపురేఖలు మార్చాలంటే ఈ నిధులు సరిపోవని భావించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కలిశారు. తెలంగాణలో ఒకే ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ ను బీజేపీ కైవసం చేసుకుందని పేర్కొంటూ అభివృద్ధిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. అందులో భాగంగా యూసీఎఫ్ స్కీంలో కరీంనగర్ ను చేర్చాలని విజ్ఞప్తి చేశారు.బండి సంజయ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం తగిన ప్రతిపాదనలను పంపాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు.కేంద్రం లేఖను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు కరీంనగర్ కార్పొరేషన్ అధికారులతో పలుమార్లు సమావేశమై ప్రతిపాదనలను రూపొందించి కేంద్రానికి పంపారు. కేంద్రంలోని పట్టణాభివ్రుద్ధి శాఖ ఉన్నతాధికారుల అపెక్స్ కమిటీ రెండ్రోజుల క్రితం ఈ ప్రతిపాదనలకు సూత్రప్రాయ ఆమోదం తెలపడంతోపాటు కరీంనగర్ లో పర్యటించి ఆయా ప్రతిపాదనలపై రాష్ట్ర అధికారులతో చర్చించాలని కేంద్ర అధికారుల బృందాన్ని ఆదేశించింది.కేంద్ర ఆదేశాల మేరకు అధికారుల బృందం కరీంనగర్ లో పర్యటించనుంది. ప్రతిపాదనల్లో పేర్కొన్న ప్రాజెక్టుల నిర్మాణంపై అధికారులతో చర్చించనుంది.




## గురుకులం విద్యాలయంలో ఏకల్ అభియాన్ సమస్త ఆధ్వర్యంలో జైశ్రీరామ్ జై హనుమాన్ శిక్షణ

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్ లోని శ్రీ వత్సల్ గురుకులం విద్యాలయ లో ఎకల్ అభియాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక శిక్ష నైపుణ్య వర్గ నిర్వహించడం జరుగుతుంది. ఈ వర్గ గాని 15 నుండి 19 వరకు 5 రోజులు ఉంటుంది ఈ వర్గకు తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక నుండి కార్యకర్తలు శిక్షణ పొందడానికి రావడం జరిగింది ఈ రోజు వర్గ ప్రారంభోత్సవం కావడం జరిగింది ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా =ూా జిల్లా కార్యవర్ ఓంకార్ గారు,నర్సాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ గారు, బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి గారు మరియు గోద రాజేందర్ గారు, బిజెపి కౌన్సిలర్ నిరంజన్ దాస్ గారు, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల మల్లేష్ గారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా గారు, శ్రీ గురుకులం డైరెక్టర్ సురేష్ గారు, ప్రిన్సిపాల్ బాల జ్యోతి గారు, ఏకల్ అభియాన్ సమితి సభ్యులు సంగారెడ్డి అంచల్ ప్రాథమిక శిక్ష ప్రబారి శ్రీ డాన్సింగ్ గారు, సంగారెడ్డి అంచల్ అధ్యక్షులు శ్రీ అశోక్ గారు, నర్సాపూర్ సంచి కమిటీ దిగంబరు గారు, ఏకల్ అభియాన్ కార్యకర్తలు శ్రీ ఓం ప్రకాష్ గారు, కర్తార్ గారు, రాఘవేందర్ గారు, కోటేశ్వర్ గారు , చంద్రశేఖర్, పాల్గొని ఈ నైపుణ్య వర్గ నీ ప్రారంభం చేయడం జరిగింది...



## పుస్తక పఠనంతోనే ఉజ్వల భవిష్యత్తు

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 15: నిర్మల్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" లో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం (మే 15) గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భారీ పుస్తక ప్రదర్శనను జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ) తో కలిసి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ ప్రారంభించారు. గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ,నిర్మల్ జిల్లాలోని గ్రంథాలయాలను మరింత ఆధునీకరిస్తామని, పాఠకులకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని చైర్మన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ భోజన్న గ్రంథాలయ చైర్మన్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులు కలిసికట్టుగా ఉండి ఎత్తిపోతల పథకాలను కాపాడుకోండి

**ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 15 : రైతులంతా కలిసికట్టుగా ఉండి సాగునీటి రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని లిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌లి అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో 37 లక్షల రూపాయల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తు పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. లిఫ్ట్ ఇరిగేషన్ లను రైతులందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. లోకేశ్వరం, ముధోల్, బాసర మండలాల్లో లిఫ్ట్ ఇరిగేషన్లకు తన హాయంలో పెద్ద మొత్తంలో నిధులు ఇవ్వడం జరిగిందన్నారు.లోకేశ్వరం మండలంలో హామ్ పథకంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం జరిగిందని, ఏడాది లోపు మండలంలో 60 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా 50 కోట్ల రూపాయల నిధులతో అర్లీ వంతెన నిర్మాణం చేపడతామన్నారు. ఆర్లి వంతెన విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో అప్పట్లో పెద్ద మొత్తంలో నిధులు ఉన్న పాలకుల నిర్లక్ష్య మూలంగా రోడ్ల నిర్మాణం జరగలేదన్నారు. రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, కాస్త ఓపిక పట్టాలని, రోడ్ల నిర్మాణనికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు. అదేవిధంగా 28 ప్యాకేజ్ పూర్తి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని, నిధులు మంజూరు అయితే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. దశల వా రీగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## కవి వెంకట్‌కు కుటుంబం రాష్ట్ర సాహితీ సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 15: నిర్మల్ కు చెందిన తెలంగాణ రచయితల వేదిక, నిర్మల భారతి, కవియాత్ర జాతీయ ప్రధానకార్యదర్శి,సంస్కృత భాషా ప్రచార సమితి ఆదిలాబాదు నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ పద్యకవి లి"డా బి.వెంకట్ కుటుంబం రాష్ట్ర సాహితీ సన్మానమును" పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్, కుసుమ కళాపీఠం అధ్యక్షురాలు డా రాధకుసుమ, సినీరచయిత, దర్శకులు వై శ్రీరాం చౌదరి, గౌరవం అతిథులు-డా బి.గంగాధర్ రెడ్డి,వి వెంకట్రావు, నిర్మల ప్రభాకర్, వేణుగోపాలశర్మ, యల్.రామచంద్రారావు, సినీనటి విజయలక్ష్మీల చేతులమీదుగా హైదరాబాదులో స్వీకరించారు. హైదరాబాదు,చిక్కడపల్లిలోనిశ్రీ త్యాగరాయ గాన సభ ,కళా వేంకట దీక్షితులు కళావేదికలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లిఅంతర్జాతీయ కుటుంబ దినోత్సవ కార్యక్రమములోలి వెంకట్ రాష్ట్రస్థాయి కుటుంబం సాహితీ సన్మానమును అందుకున్నారు.సాంస్కృతిక నృత్యాల్లో ప్రతినిధిగా పాల్గొన్నారు.కుటుంబం అను అంశంపై సందేశమిచ్చారు.తర్వాత కవితాగానం చేశారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కవులు, కళాకారులు వెంకట్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 15: నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ పట్టణం, నిర్మల్ రూరల్, సారంగాపూర్, నర్సాపూర్, దిలావర్ పూర్, సొన్, మామడ, లక్ష్మణచందా మండలాలకు చెందిన 84 మంది లబ్దిదారులకు రూ. 22,26,000/- ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. ఎంపీ గోడం నగేష్ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ పట్టణ, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

**గంగిశెట్టి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు**

ఇల్లందకుంట, మే 15 (వాయిస్ టుడే): ఇల్లందకుంట గ్రామంలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని ట్రస్ట్ ఫౌండర్ డా.గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దార సురేష్ ప్రారంభించి వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ శిబిరంలో శ్రీనివాస విజన్ సెంటర్ హుజూరాబాద్ మరియు మెడికవర్ హాస్పిటల్ వారు , శరత్ మ్యాక్స్ విజన్ హాస్పిటల్ వారు పాల్గొని 196 మందికి ఉచితంగా బిపి ,షుగర్ , ఈ సి జీ, కంటి, మరియు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, చుక్కల మందులు పంపిణీ మరియు 19 మందికి కంట్లో పొరలు ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేపిస్తామని కంటి పరీక్ష నిపుణులు తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న డాక్టర్స్ కి మరియు సిబ్బంది కి శాలువాతో సత్కరించి ట్రస్ట్ మెమెంటో అందచేయడం జరిగింది. ఈ శిబిరంలో హాస్పిటల్ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ,కారోబర్ కుమార్ ,మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, అవి గద్దె దిగే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పనిచేయాలని కోరారని, వాస్తవానికి కాంగ్రెస్--బీజేపీ ఇప్పటికే కలిసి పయనిస్తున్నాయని ఆరోపించారు.


ప్రధాని మోడీ బహిరంగ సభలో ప్రజలు భయపడేలా వ్యాఖ్యలు చేశారని, కరోనా పరిస్థితులు మళ్లీ వస్తాయన్నట్టుగా సంకేతాలు ఇచ్చారని విమర్శించారు. పార్లమెంట్‌లో తాను అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ క్రూడ్ ఆయిల్, డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ నిల్వలు రెండేళ్లకు సరిపడా ఉన్నాయని కేంద్రం తెలిపిందని చెప్పారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ప్రధాని అలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. దేశం మరియు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరగడం లేదని, కాంగ్రెస్--బీజేపీ రెండు పార్టీలూ కలిసి బీఆర్ఎస్ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు తిరిగి కే. చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కుంటుపడిపోయిందని, వచ్చే ఎన్నికల్లో 10కి 10 ఎమ్మెల్యే స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఓటర్ల జాబితా సవరణలో జాగ్రత్తగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రులు వనమా వెంకటేశ్వరరావు, పువ్వాడ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శెట్టి వినోద**

పాల్వంచ మే 15 (వాయిస్ టుడే ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో యానం బెల్ గ్రామపంచాయతీ ఉపాధి కార్మికులకు రావాల్సిన బకాయిలను మొత్తం చెల్లించాలని ప్రొఫెసర్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సిట్టి వినోద శుక్రవారం యానం బైలు ప్రభాత్ నగర్ గ్రామపంచాయతీలలో జరిగిన బందులో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. చేశారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు బకాయిలు వెంటనే విడుదల చేయాలని వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్దానం చేయాలనిడిమాండ్ చేసారు.శుక్రవారం జరిగిన బందు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా మండల గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలు పనిని బంద్ చేయడం జరిగిందని అన్నారు.కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు



## సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు చేర్చాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 15: నిర్మల్ జిల్లా రైతుల నుండి స్వీకరించి న ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించి భద్రపరచాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని గోదాములను పరిశీలించి దాన్యం అన్లోడింగ్ తీరును నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తగినంత మంది హమాలీలతో అన్లోడింగ్ వేగవంతం చేసి లారీలను త్వరగా ఖాళీ చేయాలని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిలువ ఉండరాదని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.